పర్యావరణానికి పచ్చని మొక్కలు దోహదం

విశాలాంధ్ర-సోంపేట: పర్యావరణ పరిరక్షణకు పచ్చని మొక్కలు ఎంతగానో దోహదపడతాయని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు టి.భవానీశంకరరావు, మండల వ్యవసాయాధికారి బొర్ర నర్సింహమూర్తి పేర్కొన్నారు. ఈ మండలం కొర్లాం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గొనకపాడు ఉన్నత పాఠశాల ఆవరణలో పచ్చని మొక్కలను నాటారు. గ్రామాలు నిత్యం పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజారోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. సర్పంచ్ ప్రతినిధి రాంబుడ్డి గణపతి, ఉపసర్పంచ్ తామాడ వాసుదేవరావు, హెచ్ఎం తామాడ కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి అలగర వరలక్ష్మి, సచివాలయ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్టోబర్ 7 విజయవాడ ధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర : ఎల్ఎన్‌పేట : పాఠాలు చెప్పేందుకు అవకాశం ఇవ్వండి బోధనేతర పనుల నుండి విముక్తి కలిగించండి.ఉద్యోగి ఉమ్మడి సర్వీసు రూల్స్ సాధన,12వ పిఆర్సీ, మధ్యంతర భృతి, కారుణ్య నియామకాలు, సిపిఎస్ రద్దు,మెమో 57 అమలు, పెండింగ్ బకాయిలు, పెండింగ్ డిఎలు విడుదల,

ఫ్యాప్టో జిల్లా నాయుకులు జి.రమణ

11వ పిఆర్సీ బకాయిలు తదితర డిమాండ్ల సాధనకై అక్టోబర్ 7న విజయవాడ ధర్నా చౌక్ నందు రాష్ట్ర స్థాయి ధర్నాలో మన జిల్లా నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని చలో విజయవాడను విజయవంతం చేయాలని శ్రీకాకుళం ఫ్యాప్టో నాయుకులు జి.రమణ పిలుపు నిస్తూ లక్ష్మీ నర్సుపేట మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీ నర్సుపేట నందు తరగతలు మిగిసిన తరువాత పాఠశాల ఆవరణలో ధర్నా కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఫ్యాప్టో నాయుకులు జి.రమణ మాట్లాడుతూ పెండింగ్ సమస్యల సాధనకై జిల్లా నుండి ఎక్కువ మంది ఉపాధ్యాయులు అక్టోబర్7 విజయవాడ ధర్నాలో పాల్గొని ఉపాధ్యాయ ఉద్యమ తీవ్రతను ప్రభుత్వానికి తెలియజేయాలని ఉపాధ్యాయులను కోరారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఓటీపీ విధానాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-పలాస: రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కు పొందేందుకు చేపడుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తీసుకువచ్చిన ఓటీపీ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని దస్తావేజు లేఖరులు కోరారు. ఏపీ దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం పిలుపు మేరకు శనివారం కాశీబుగ్గ మున్సిపాలిటీలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ భూములు రిజిస్ట్రేషన్ విధానంలో ప్రభుత్వం తీసుకొచ్చిన ఓటీపీ విధానంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. రిజిస్ట్రేషన్ లో తప్పులను సరిదిద్దుకునే అవకాశం లేకపోవడంతో భూముల క్రయ విక్రయదారులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే ఓటీపీ విధానాన్ని రద్దు చేయాలని, తప్పులను సరిదిద్దుకోనే విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. సంఘ నాయకులు, దస్తావేజు లేఖర్లు దొంక జయరాం, బి.రవికుమార్, ఆర్.శ్యాం, పి.అప్పలస్వామి, ధనుంజయ, లావేటి గోవిందరావు, శిస్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు. కాగా దస్తా వేజు లేఖరులు పెన్ డౌన్ చేయడంతో కాశిబుగ్గ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉద్యోగులకు పని లేకుండా పోయింది. కార్యాలయం వెలవలపోయింది.

మహిళలు ఆరోగ్యమే లక్ష్యం

- మహిళా ఆరోగ్యం - కుటుంబానికి నిలయం
- ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్తినారి సశక్తి పరివార్ అభయన్ కార్యక్రమం.
- మహిళలకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు.

విశాలాంధ్ర-టెక్కలి: ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి నిలయంగా ఉంటుందని జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ కళ్యాణ బాబు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో శనివారం స్వస్తినారి సశక్తి పరివార్ అభయన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షులు మరియు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ బగాది శేషగిరిరావు పాల్గొన్నారు. ముందుగా ఆస్పత్రిలో మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మహిళ ఆరోగ్యమే లక్ష్యంగా చేపడుతున్న కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వామ్యం కావాలన్నారు. మహిళల కోసం ప్రధాన నరేంద్ర మోడీ ఈనెల 17 నుండి రెండో తేదీ వరకు నిర్వహించనున్న వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం ద్వారా ఈఎన్టి, కంటి, రక్తపోటు, రక్తంలో చక్కెర, దంత, క్యాన్సర్, గర్భిణీలకు ప్రత్యేక పరీక్షలు, ఊబకాయం ఇలా వివిధ రకాలైన పరీక్షలు ఉంటాయని వైద్యులు తెలిపారు. మహిళలకు వైద్య పరీక్షలు, ఆరోగ్య సేవలు, ఆరోగ్యకరమైన జీవన శైలిపై వివరించారు. ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన రక్త శిబిరంలో పాల్గొని రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం జిల్లా వైద్యులు డాక్టర్ కల్యాణ బాబు ఆధ్వర్యంలో వైద్యులు వైద్య సిబ్బంది మహిళలు ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉండే సమాజాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉంటామని, దీని ద్వారా మా దేశ భవిష్యత్తు ప్రకాశవంతంగా ఆరోగ్యవంతంగా ఉంటుందని, అవసరమైన ప్రాణాలు రక్షించడానికి మరియు సమాజానికి సేవ చేయడానికి రక్తదానం చేస్తామని, మనమందరం కలిసి ఆరోగ్యవంతమైన స్త్రీ శక్తివంతమైన కుటుంబం కోసం శబదంచేద్దామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెంట్ సూర్యారావు, డాక్టర్ లక్ష్మణరావు, వైద్యులు, వైద్య సిబ్బంది, టిడిపి నాయకులు హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, కోళ్ల లవ కుమార్, పోలాకి షణ్ముఖరావు, దమయంతి, రాజారావు, చిన్నయ్య రెడ్డి, ప్రసాద్ రెడ్డి, ప్రీతీష్ చంద్ర, కామేష్, వసంత్, పీపుల్ల కుమార్, కిరణ్, జోగారావు, చిరంజీవి మరియు ఆసుపత్రి సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

అర్ధరాత్రి నిండు గర్భిణీని ఆదుకున్న 108 సిబ్బంది

- టెక్కలి 108లో
గిరిజన మహిళ సుఖప్రసవం.

విశాలాంధ్ర-టెక్కలి: మందస మండలం బంసుగాం గిరిజన గ్రామానికి చెందిన సవర రుక్మిణి మొదటి కాన్పు పుట్టినొప్పులతో శుక్రవారం ఉదయం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా అక్కడి నుంచి అర్ధరాత్రి టెక్కలి ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు. గర్భిణీ ప్రసవం కి సహకరించక పోవడం తో టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది శ్రీకాకుళం రిమ్స్ కి రిఫర్ చేశారు. టెక్కలి 108 లో రిమ్స్ కి తీసుకువెళుతుండగా కోటబొమ్మాళి మండలం పాకివలస గ్రామం వద్దకు వచ్చేసరికి పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108 ఈ.యం.టి దేవాది శ్రీనివాస రావు, పైలట్ మూగి దుర్గారావు ప్రసవం చేయగా శనివారం ఉదయం 2:30 కి పండంటి పాపను జన్మ నిచ్చింది, ప్రసవ సమయం లో శిశువు మెడ చుట్టూ నాభిరజ్జువు చుట్టుకొని ఉండడం తో జాగ్రత్తగా ప్రసవం చేయగ శిశువు చలనం లేకుండా పుట్టింది. వెంటనే సీ.పీ.ఆర్ చేయడంతో బిడ్డ ఏడుస్తూ కదిలినట్లు ఈ.యం.టి శ్రీనివాస్ తెలియజేశారు. ఇద్దర్నీ క్షేమం గా కోటబొమ్మాళి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలియజేశారు. గర్భిణీ కుటుంబ సభ్యులు, బంధువులు 108 సిబ్బందిని అభినందించారు.

రాముని ఆస్తి కోసం రగడ!

- పాత స్టేట్‌బ్యాంక్ వీధి ఎండోమెంట్ స్థలంలో పాగా వేసిన కుటుంబం
- మాదంటే మాదంటున్న ఆక్రమణదారులు, అధికారులు
- జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదులు

విశాలాంధ్ర-సోంపేట: వేసినప్పుడు వేపకొమ్మ... తీసినప్పుడు అసిరమ్మ అన్న సామెతలా సోంపేటలో శ్రీకోదండరామస్వామి ఆలయ భూముల వ్యవహారం సంబంధిత అధికారులకు తలనొప్పిలా మారింది. సోంపేట పట్టణ పరిధిలో అధిక విస్తీర్ణంలో ఉన్న కోదండరామస్వామి ఆస్తులలో దశాబ్దాలుగా ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టుకుని దేవాదాయశాఖకు నెలవారీ అద్దెలు చెల్లిస్తున్న విషయం విధితమే. ఆ సంగతి అలా ఉండగా అదే బాటలో పాత స్టేట్‌బ్యాంక్ వీధిలో కొన్ని దశాబ్దాల పాటు సర్వే నెంబర్ 259/2ఎ లో సొంతంగా ఇంటి నిర్మాణం చేసి మొన్నటి వరకు ఒంటరి మహి ళగా నివశించిన జీవీ పద్మావతి అనే ప్రభుత్వ ఉపాధ్యాయిని పదవీ విరమణ అనంతరం ఇటీవల కన్ను మూయడంతో వారసులు లేనటువంటి ఆమె ఇంటిలో పూర్వపు బంధువులుగా చెప్పుకుంటున్న ఓ కుటుంబం ఇంటిని ఆశ్రయించడంతో అక్కడ నుంచి ఆక్రమించిన కుటుంబానికి సోంపేట దేవాదాయ అధికారులకు సోంపేట కోదండ రాయాలయ ట్రస్ట్ బోర్డుకు మధ్య రగడ మొదలైంది. ఈవ్యవహారం జఠిలమై స్థానిక అధికారులు మొదలు జిల్లా స్థాయిలో కలెక్టర్ వరకు దేవాదాయ శాఖ అధికారులు ఫిర్యాదులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

దేవాదాయశాఖ కార్యాలయం కోసమే...:

దశాబ్దాలుగా కోదండ రామస్వామి ఆలయ భూముల వ్యవహారం చూస్తోన్న దేవాదాయశాఖకు సొంత కార్యాలయ భవనం ఇప్పటి వరకు లేకపోవడం, బడ్జెట్‌కేటాయింపులు చాలా తక్కువగా ఉండడంతో ఇరుకైన అద్దె గదిలో కార్యాలయం కొనసాగించడం చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదర్కొంటున్నారు. ఒంటరి మహిళగా పాత స్టేట్‌బ్యాంక్ వీధిలో మొన్నటి వరకు నివాసం ఉండి తనువు చాలించిన పద్మావతి ఉపాధ్యాయిని ఇల్లు ఖాళీ కావడంతో దశ దిశ ఖర్మలు పూర్తి కాకుండానే ఆమె తరపు వ్యక్తులమంటూ అదే ఇంటిని ఆశ్రయించడంతో అక్కడ నుంచి ఇరువర్గాల మధ్య ఇంటిని ఖాళీ చేయాలంటూ అధికారులు, ఈ ఇల్లు తమకే చెందుతుందని ఆక్రమణదారులు పట్టుబట్టడంతో వ్యవహారం ఉన్నతాధికారుల వరకు వెళ్లింది. స్థానిక ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఎండోమెంట్ అధికారి రామారావులు స్థానిక పోలీసులకు, తహశీల్దార్‌కు ఫిర్యాదులు అందజేశారు. అక్కడితో ఆగకుండా సదరు ఇల్లు దేవాదాయశాఖకు న్యాయంగా అప్పగించి కార్యాలయానికి ఉపయోగపడేలా చూడాలని జిల్లా కలెక్టర్‌ను కూడా కోరడం విశేషం. గత నాలుగు రోజులుగా సద్దుమణగని ఈ వ్యవహారంలో ఆక్రమణదారులు శుక్రవారం సాయంత్రానికి కూడా ఇల్లు ఖాళీ చేయకపోవడంతో రోజురోజుకు వ్యవహారం మరింతగా ముదురుతోంది.

పద్మావతి మా పూర్వపు బంధువు:

గతంలో పద్మావతి నివశించిన ఇంటిలో కొత్తగా ప్రవేశించిన కుటుంబీకులు పద్మావతికి వారసులు లేనప్పటికీ ఆమె మా పూర్వపు బంధువు అని చిన్నప్పటి నుంచి ఆమె మా పెద్దల సంరక్షణలో పెరిగిందని వాదిస్తున్నారు. ఇదిలా ఉండగా దేవాదాయశాఖ అధికారులు మాత్రం అసలు అనుమతులే లేకుండా పద్మావతితో ఎటువంటి రక్తసంబంధం లేకుండా దేవాదాయస్థలంలో గల ఇంటిలోకి ప్రవేశించడం నేరమని పేర్కొంటున్నారు. వెంటనే ఇల్లు ఖాళీ చేయకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉండగా కొత్త వ్యక్తులు ఆ ఇంటిలోకి ప్రవేశం వెనుక గతంలో పద్మావతితో సన్నిహితంగా మెలిగిన ఓ వ్యక్తి ప్రమేయంతో సదరు వ్యక్తులు ఇంటిలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. వారిని అడ్డం పెట్టుకుని సోంపేటకు చెందిన సదరు వ్యక్తి దేవాదాయశాఖ స్థలంలో గల ఆ ఇంటిని కబ్జా చేసేందుకు పక్కాగా స్కెచ్ వేసినట్లు పలువురు పేర్కొంటున్నారు.

వేగవంతంగా ఫ్లై ఓవర్ వంతెన పనులు

మార్చిలో ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు
ముచ్చటగా ముగ్గురు శంకుస్థాపనలు..
ఎదురుచూస్తున్న ప్రజలు..!

విశాలాంధ్ర-పలాస: ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న పలాస కాశీబుగ్గ జంట పట్టణాల ప్రజలతోపాటు ఉద్దానం ప్రజలు కల త్వరలో సాకారం కాబోతోంది. ముచ్చటగా ముగ్గురు శంకుస్థాపన చేసిన కాశీబుగ్గ ఫ్లైఓవర్ వంతెన పనులు తెలుగుదేశం పాలనలో పూర్తయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కృషి.. జిల్లా ఎంపీ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో కాశీబుగ్గ రైల్వే ఎల్సీ గేటు వద్ద చేపడుతున్న రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. నిర్వాసితుల సమస్యలు ఇటీవల పరిష్కారం కావడంతో వారి దగ్గర తీసుకున్న ఇళ్లు, షాపులను తొలగించే కార్యక్రమంను అధికారులు ముమ్మరంగా చేపడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిర్వాసితుల సమస్యను మాజీ మంత్రి డా. సీదిరి అప్పలరాజు పరిష్కరించారు. మొత్తం 122 మంది నిర్వాసితులకు గాను, 90 మందిని అర్హులుగా గుర్తించి నష్ట పరిహారంతో పాటు ఇళ్ల స్థలాలను కూడా ఇప్పించారు. అంతలోనే ఎన్నికలు రావడంతో తాత్కాలికంగా పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో పనులు జరుగుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి మొత్తం రూ.48 కోట్లు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఇప్పుడు అందులో రూ.18 కోట్లతో పనులు జరుగుతున్నాయి. నిర్వాసితుల దగ్గర తీసుకున్న ఇళ్లు, షాపులను తొలగించి నేలను చదును చేస్తున్నారు. ఈ ప్రక్రియ కాశీబుగ్గ రైల్వే గేటు నుంచి మూడు రోడ్లు కూడలి వరకు జరుగుతోంది. అయితే ఇంకా కొంతమంది నిర్వాసితులకు నష్టపరి హారం అందాల్సి ఉందని, వాటిని కూడా త్వరగా తేల్చాలని బాధితులు కోరుతున్నారు. ఈ విషయంపై పలాస తహసీల్దార్ టి.కల్యాణచక్రవర్తిని వివరణ కోరగా మొత్తం 122 మంది నిర్వాసితులు ఉన్నారని.. అందులో అర్హులైనవారు 90 మంది అని ముందు తేలడంతో వారికి నష్టపరిహారం ఇచ్చామని, మిగతా వారికి కూడా పరిశీలించి ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

దివంగత నేత అప్పయ్య దొర కృషి..
మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు చొరవ..

నిత్యం రద్దీగా ఉంటూ పలాస, బెండిగేటు వద్ద గేట్లు పడడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా అప్పటి టెక్కలి ఎమ్మెల్యే, దివంగత నేత హనుమంతు అప్పయ్యదొర 2006లో రెండు గేట్లు వద్ద ఫ్లై ఓవర్ వంతెనల నిర్మాణానికి అంకురార్పణ చేశారు. వాటి నిర్మాణానికి 28 రూ. కోట్ల నిధులు మంజూరు చేయాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కోరారు. మంజూరైన నిధులతో పలాస, బెండిగేటు ఎల్సీ గేట్లపై వంతెన నిర్మాణం పనులకు 2009లో శంకుస్థాపన చేశారు. పలాస ఫ్లై ఓవర్ పనులతో పాటు వజ్రపుకొత్తూరు మండలం బెండి గేటుపై ఓవర్ వంతెన పనులు ఒకేసారి ప్రారంభమయ్యాయి. బెండిగేటు ఫ్లై ఓవర్ వంతెన పనులు పూర్తయి వాహన రాకపోకలు జరుగుతున్నాయి. కాని పలాస రైల్వే ఓవర్ వంతెన పనులు నత్తనడకగా సాగుతుండటంతో వాహనాల రాకపోకలు తలనొప్పిగా మారింది. వంతెన పనులు ప్రారంభించి ఏళ్ళు గడుస్తున్నా పూర్తి కాకుండా నిలిచి పోయాయి. వంతెన నిర్మాణానికి రైల్వే శాఖ నుండి రూ.8.50 కోట్లు, రహదారి భవనాల శాఖ నుండి రూ.19.50 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఐవీఆర్ సీఎల్ నిర్మాణ సంస్థకు 2012 అక్టోబర్ లో టెండరు ఖరారు అయింది. రైల్వే శాఖ నుండి మంజూరైన రూ.8.50 కోట్లతో రైల్వేట్రాక్ పై భాగంలో వంతెన పనులు పూర్తి చేసినప్పటికీ ఆర్అండ్ బి శాఖ పనులు సాంకేతిక లోపం, నిర్వాసితులకు పరిహారం అందించకపోవడంతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. వాస్తవానికి 2014 నాటికి పనులు పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ కాకపోవడంతో ఏడాది గడువు పొడిగించాలని నిర్మాణ సంస్థ కోరడంతో 2017 మార్చి వరకు గడువు పొడిగించారు. గడువు పూర్తయినప్పటికీ పనులు పూర్తి కాలేదు. ఈలోగా తెలుగుదేశం, వైసీపీ పార్టీలు రాష్ట్రంలో అధికారం చేపట్టిన వైకాపా ప్రభుత్వం హయాంలోనైనా మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు చొరవ చూపడంతో పనులు పూర్తి అవుతాయని ప్రజలు ఆశగా ఎదురు చూసారు. వారి కాలపరిమితి ముగిసింది. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో ఫ్లై ఓవర్ వంతెన పనులకు ఆశలు చిగురించాయి. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఈ వంతెనను ఎలాగైనా తన హయాంలో పూర్తి చేయాలని కంకణం కట్టుకుంది. రాష్ట్రం నుండి ఢిల్లీ స్థాయి వరకు ప్రయత్నాలు ప్రారంభించడం.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తోడు ఉండడంతో కేంద్ర నిధులు మంజూరు కావడం.. దీనికి తోడు నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కావడం...వంతెన నిర్మాణ పనులకు దారులు ఏర్పడ్డాయి. ఈ ఘనత పలాస ఎమ్మెల్యే శిరీష ఖాతాలో వేసుకోవాల్సిందే..!

మృతుల కుటుంబాలకు పరామర్శలు

విశాలాంధ్ర-సోంపేట: కంచిలి మండలం గొల్లకంచిలి గ్రామంలో వైసీపీ నేత గనప దుర్యోధన తల్లి గునమ్మ ఇటీవల మృతి చెందారు. అలాగే బొగాబెణి పంచాయతీ జెన్నాఘాయి గ్రామంలో వైసీపీ నేత కొల్లి తాతాజీ ఇటీవల మృతి చెందారు. ఆ రెండు కుటుంబాలను ఎంపీపీ పైల దేవదాసురెడ్డితో పాటు వైసీపీ నాయకులు శనివారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వజ్జ మృత్యుంజయరావు, దుర్గాశి ధర్మారావు, లడ్డుకేశవపాత్రో, కొనపల సురేష్, డొక్కర దాలయ్య, గుమ్మిడి చంద్రయ్య, బుద్దెపు సూర్యనారాయణ పాల్గొన్నారు.

వివిధ కుటుంబాలకు కృష్ణదాస్ పరామర్శ

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట జలుమూరు మండల పరిధి బెజ్జీ జమ చక్రం లక్ష్మీపురం పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన కుటుంబాలకు మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ శనివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఆయనతోపాటు ఆ పార్టీ నేతలు జలుమూరు ఎంపీపీ వాన గోపి, మండల పార్టీ అధ్యక్షు లు వి వంశీకృష్ణ, యాళ్ల శ్యామలరావు, బాడాన కృష్ణారావు, పలువురు నేతలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ని నిషేదిద్దాం... ప్రకృతిని పరిరక్షిద్దాం...

విశాలాంధ్ర-హిరమండలం: ప్లాస్టిక్ ని నిషేదించి మన ప్రకృతిని పరిరక్షించుకుందామని తహసీల్దార్ ఎన్ని జోగారావు, జడ్పీటీసీ పొగిరి బుచ్చిబాబు, ఈఓ పి ఆర్ డి గోవిందరావు, ఎం ఈ ఓ కిలారి రాంబాబు, హిరమండలం మేజర్ పంచాయతీ ఈఓ మూల భాస్కర్ రావు లు పిలుపు నిచ్చారు. శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమంలో భాగంగా హిరమండలం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధ ప్రతిజ్ఞ, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఆహ్లాదకరమైన ఆరోగ్య కర మైన భవిష్యత్ కోసం దప దపాలుగా మండల కేంద్రం హిరమండలం మేజర్ పంచాయతీ లో ప్లాస్టిక్ ను నిషేదిద్దాం అని ఈ సందర్భంగా అధికారులు పిలుపు నిచ్చారు. మార్కెట్ లో ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేదించాలని పరిసరాల ను పరిశుభ్రం గా ఉంచుకోవాలని కోరారు.

100గంటల దివ్య అఖండ నామ సాయి సంకీర్తనలు

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండల సరిహద్దు గ్రామం చిన్నమల్లిపురంలో గడచిన నాలుగు రోజులుగా 100 గంటలపాటు సాయి దివ్య అఖండనామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి సుమారు 30కి పైగా భజన బృందాలు పాల్గొని సాయి అఖండనామా సంకీర్తన చేపట్టారు. పాతపట్నం నియోజకవర్గ కన్వీనర్ అన్నమ నాయుడు సాయి మందిరానికి చెందిన ఆర్ జగదీశ్వర రావు, మల్లీ పురం గ్రామానికి చెందిన సాయి సేవా సంఘ సభ్యులు మహిళ లు పాల్గొన్నారు. ప్రజల్లో పాల్గొన్న బృందాలకు సాయి సభ్యులు సత్కరించారు.

సరుబుజ్జిలిలో పలు పరామర్శలలో చింతాడ రవికుమార్

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలం లోని రొట్టవలస, మొతలాబు పేట, వీరభద్రాపురం, చిగురు వలస గ్రామాలలో ఇటీవలే స్వర్గస్తులయిన దంగేటి నాగరాజు, సనపల నారాయణ, కోట సింహాచలం, నేతింటి సింహాచలం కుటుంబాలను ఆమదాలవలస నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త చింతాడ రవికు మార్ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో మండల ఎమ్.పి.పి. ప్రతినిధి కిల్లి వెంకట సత్యనారాయణ, జడ్పీటీసీ సురవరపు నాగేశ్వర రావు వైసీపీ మండల అధ్యక్షులు బేవర మల్లేశ్వర రావు, రాష్ట్ర వైసీపీ వాలంటీర్స్ సెక్రటరీ అత్తులూరు రవికుమార్ చిన్నకాగితాపెల్లి సర్పంచ్ ప్రతినిధి మునకాల సూర్యనారాయణ, పలువురు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి శనివారం ఆసుపత్రి రోగులకు అన్నప్రసాధం

విశాలాంధ్ర కొత్తూరు మండలం మహసింగి గ్రామం లో వెలసియున్న శ్రీ వరాహ లక్ష్మి నరసింహ దేవాలయం ఆధ్వర్యంలో కొత్తూరు సి హెచ్సి హాస్పిటల్ లో గల రోగుల కు ప్రతి శనివారం, అన్న ప్రసాదం వితరణ ఉంటుంది అని ఆలయ కమిటీ.సభ్యులు అన్నారు దాతలు సహాయం తో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని వారన్నారు

షెడ్యూల్ ప్రకారం నిర్వహణ చేపట్టాలి : ఎంఈఓలు

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలంలో గల కవిటి, బొరివంక, బెలగాం, ముత్యాలపేట, రాజపురం పాఠశాల సముదాయాలలో ఉపాధ్యాయులను షెడ్యూల్ ప్రాప్తికి నిర్వహణ చేయాలని మండల విద్యాశాఖ అధికారులు ధనుంజయ మజ్జి, సనపల రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు శనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఎఫ్ ఏ టు నిర్వహణ కోసం ముందుగానే టూల్ 1 మరియు టూల్ 3 లను విద్యార్థుల చేత చేయించమని చెప్పారు. పీర్ గ్రూప్ డిస్కషన్లో అందరి సబ్జెక్ట్ ఉపాధ్యాయుల వివరాలు సమీక్షించారు. హెూలిస్టిక్, ప్రోగ్రాం కార్డులు జాగ్రత్తగా అన్ని విషయాలు పూర్తి చేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముందు చూపుతో మేలు

విశాలాంధ్ర-కవిటి: ముందు చూపు పుస్తకముతో విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని హెచ్ఎం సంతోషి అన్నారు. ఇద్దివానిపాలెం ఉన్నత పాఠశాలలో హిందీ భాషా ఉత్సవాలు ఏడవ రోజున పాఠశాలలో చదువుతున్న మూడు నుంచి 7వ తరగతి వరకు చదువుతున్న 250 విద్యార్థు లకు ముందు చూపు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిరంజన్, తెప్పల రవి, లక్ష్మణరావు, వెంకటరమణ, బి. తేజ పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలలోని పంచాయతీ రాజ్ విభాగానికి చెందిన పలు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ సూపరెండెంట్ ఇంజనీర్ వీరంనాయుడు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో రెండు మండలాలకు చెందిన ఇంజనీరింగ్ సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనుమతి పొందిన పనులు మండల ఇంజనీర్ల పర్యవేక్షణలో ఎంతవరకు పని చేశారని సహాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డీ.ఈ సుధకరరావు, జే.ఈ అంజిత్కుమార్ తదితరులు ఉన్నారు.

ఉపకరణాలతో బోధన చేయాలి

విశాలాంధ్ర-కవిటి: ఉపకరణాలతో బోధన చేయడం వలన విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమవుతాయని ఎంఈవో ధనుంజయ మజ్జి అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని 19 ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు సైన్సు, లెక్కలకు- సంబంధించిన ఉపకరణాల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఈ ఉపకరణాల తో విద్యార్థులకు బోధించాలని దీని వలన కష్టసాధ్యమైన పాఠాలు సులభంగా విద్యార్థులు అర్థం చేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు కొల్లిపాడు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర సంతబొమ్మాళి. సంతబొమ్మాళి మండలం కొల్లిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు జిల్లా స్థాయి వాలీబాల్ కోకో పోటీలకు ఎంపికయ్యారు. టెక్కలి జోన్ స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడా పోటీలలో పాల్గొని ప్రతిభలం కనబరిచారు. వాలిబాల్ పోటీలకు అండర్ 17 విభాగంలో డి. మణికంత, ఖో ఖో అండర్ 17 విభాగం లో డి. బుజ్జమ్మ, యు. మౌనిక, ఖో ఖో అండర్ 14 విభాగం లో జి. సౌమ్య, మన్మథ ఎంపికయ్యారు. పాఠశాల సిబ్బంది పి ఈ టి డి శంకరరావు, పిడి కె శ్రీనివాసరావు, కె సత్యనారాయణ రావు, ఏం శ్రీనివా సరావు, పిలక ధనుజయ కుమార్, సుగ్గు బాలరాజు, పి మహేంద్ర, ఏన్ రామచంద్ర రావు, యు ప్రసాద్ రావు, జి మోహన్ రెడ్డి, ఏన్ లక్ష్మణ రావు, పి వెంకట రావు విద్యార్థులకు అభినందించారు.

గణిత దీప్తి పుస్తకాలను అందజేసిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర సంతబొమ్మాళి. సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం జిల్లా పరిషత్ హై స్కూల్లో విధులు గణిత ఉపాధ్యాయులుగా నిర్వహిస్తున్న లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు గణిత ఫోరమ్ వారు రూపొందించిన 75"గణిత దీప్తి పుస్తకాలను శనివారం పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు.' ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, జె.శ్రీనివాసరావు, సూర్యప్రకాష్, శారదాంబ, మురళీధరరాజు, రాము, ఉమ, పి.శ్రీధర్, విజయలక్ష్మి, లక్ష్మణమూర్తి, డి.శ్రీనివాసరావు, శ్రీధర్, మార్కండేయులు సి.ఆర్.పి గిరి పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే సంతోషానికి మూలం

విశాలాంధ్ర-రణస్థలం: 2025 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు భారత ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం మండలంలో శనివారం బంటుపల్లి సచివాలయం లో రావాడ పీహెచ్సీ వైద్య బృందం తో ఏర్పాటు చేసారు. ఈ మెడికల్ క్యాంప్ ను బంటుపల్లి సర్పంచ్ రజని తో కలిసి ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఈఆర్ మాట్లాడుతూ ఈ శిబిరం ద్వారా మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, అవసరమైన మార్గదర్శకాలు అందించబడతాయిని, 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్, టెస్టులు, ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని, నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న మహిళలు వినియోగించు కోవాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర-పోలాకి: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతఅని స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ముందుగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతతోనే చక్కని ఆరోగ్యం సొంతమవు తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు మండల పార్టీ అధ్యక్షు లు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు పోలాకి పిఎసిఎస్ చైర్మన్ ఖైరి భాస్కరరావు స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ లక్ష్మీనారాయణ ఎంపీడీవో రవికుమార్, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఏపిఎం సుశీల, డోల ప్రసాద్, గొర్ల యర్రయ్య, చిట్టి సింహాచలం, కరుకోల దుష్యంత్, సూరపు నాని, తార రామకృష్ణ, యాగాటి లక్ష్మణరావు, కోడ తాతారావు సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కవిటి: సీజనల్ వ్యాధులపై ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీటీసీ సభ్యులు సన్నపల. కృష్ణారావు అన్నారు. ఈ మేరకు శనివారం కవిటి మండలం రాజపురం పంచాయతీ కమళాయి పుట్టుగ గ్రామంలో జెమ్స్ ఆసుపత్రి ఆద్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇందులో 50 మందికి ఉచితంగా రక్త పరీక్షలు, ఈసీజీ, కంటి పరీక్షలు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేమ్స్ ఆసుపత్రి వైద్యులు, గ్రామ పెద్దలు సాడి మహాదేవ రెడ్డి, ఆర్.చంద్ర శేఖరం, చిట్టిబాబు, సాయిరాజు, మురళీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 22నుండి ప్రైవెటు డిగ్రీ కళాశాలలు బంద్

విశాలాంధ్ర-నరసన్నపేట: ఈ నెల 22వ తేదీ నుండి నియోజకవర్గంలోని ప్రైవెటు డిగ్రీ కళాశాలలు బంద్ నిర్వహిస్తున్నాయని ప్రైవెటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ప్రకటించాయి. శనివారం కళాశాలల యాజమాన్య ప్రతినిధులు మాట్లాడుతూ గత రెండేళ్ళుగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుందని తెలిపారు. దీని వలన కళాశాలల అధ్యాప కులకు జీతాలు, భవనాలకు అద్దెలు చెల్లించటం కష్టతరమవుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం సానుకూలంగా ప్రైవెటు డిగ్రీకళాశాలలపట్ల స్పందించి, ఫీజురియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని కోరారు.

35ఎకరాలకు డ్రోన్ ద్వారా పిచికారి చేసిన జిల్లేడు ద్రావణం

విశాలాంధ్ర-నరసన్నపేట: ప్రకృతి వ్యవసాయంలో భాగంగా శనివారం మండ లంలోని దేవాది గ్రామంలో రైతులు, గోరువల్లి రఘునాధరావు, గొండు సూర్యా రావు, శిమ్మ శ్రీనివాసరావు సుమారు 35ఎకరాలకు జిల్లేడు ద్రావణం డ్రోన్ ద్వారా పిచికారి చేశారు. ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్, తోట రమ ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులతో జిల్లేడు ద్రావణం త యారు చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, కె.రాజే శ్వరి, జె.కమల, రమాదేవి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

స్వస్తినారి శసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో

విశాలాంధ్ర-జలుమూరు: సస్తినారి శసక్తి అభి యాన్ పరివార్ కార్యక్రమంలో భాగంగా జలు మూరు మండలం కొం డ పోలవలస పాఠశాలలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఆర్డీవో కె సాయి ప్రత్యూష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆమెతో పా టు తాసిల్దార్ జెన్ని రామారావు, ఎంపీడీ వో బి చిన్నముడు, మండలస్థాయి అధికారులు, సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తమ్మ జాతరకు సర్వం సిద్ధం : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: కోటబొమ్మాళి మండల కేంద్రంలో జరిగే కొత్తమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు ఈ నెల 23, 24, 25 తేదీల్లో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, జాతర సమయంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా సమగ్ర చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతరకు భద్రతా పరమైన చర్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, సీసీ కెమెరాలు, డ్రోన్లతో పర్యవేక్షణ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించనున్నామని చెప్పారు. ఈ జాతరను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని, ఉత్తరాంధ్రతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశముందని ఆయన పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆలయ ప్రాంగణంలో రంగులు, బారికేడ్లు, గేట్లు, విద్యుద్దీకరణ, మౌలిక సదుపాయాలు, అన్నదానం, పగటివేషాలు, ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. ఉచిత దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్లు, నాణ్యమైన ప్రసాదం, ప్రత్యేక దర్శన టికెట్లు రూ.20 టికెట్ల పై కలెక్టర్ పలు సూచనలు చేశారు. జాతర సందర్భంగా కొత్తపేట నుంచి కోటబొమ్మాళి వరకు రహదారి ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్, సెంటర్ డివైడర్ అలంకరణ, విద్యుద్దీపాలు అమర్చినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం బయో టాయిలెట్లు, ఆర్టీసీ బస్సులు, వైద్య శిబిరాలు, అన్నదానం, మజ్జిగ పంపిణీ, శోభా యాత్ర వంటి ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

'సంతోష్'కు గౌరవ డాక్టరేట్

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ, వైద్య సేవలను అందించడం ద్వారా రోగులకు సహాయపడు తున్నందుకు ఓ యువకుడు గౌరవ డాక్టరేట్ పొందాడు. స్థానికంగా ఓం శుభమ్ మెడికల్స్ నిర్వహిస్తూ చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు ఆర్.ఎం.పిగా వైద్య సహాయాన్ని అందిస్తున్న సంతోష్ సాహూ సేవలను గుర్తించిన నేషనల్ అకాడమీ ఆఫ్ సాక్షరత మిషన్, ఒడిశా రాష్ట్ర రాజధాని భుబనేశ్వర్లో నిర్వహించిన వరల్డ్ వైడ్ డాక్టరేట్ అవార్డ్స్-2025కు అతన్ని ఫార్మసీ-హెల్త్ కేర్ సర్వీసెస్ విభాగంలో ఉత్తమ సామాజిక కార్యకర్తగా గుర్తించి గౌరవ డాక్టరేట్ను ప్రధానం చేసింది. శనివారం నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఒడిశా రాష్ట్ర కార్మిక ఉద్యోగ శాఖల మంత్రి శ్రీకాంత్ సాహూ చేతుల మీదుగా నిర్వాహకులు సంతోష్కు డాక్టరేట్ ధృవీకరణ పత్రాన్ని బహూకరిం చారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతు రెండు దశాబ్దాలుగా తన వృత్తి ప్రయాణంలో ఒక అర్థవంతమైన మైలురాయికి చేరుకున్నానని, ఈ అవార్డు తన బాధ్యతలను పెంచడంతో పాటు ఆరోగ్య సంరక్షణ సేవల రంగంలో శ్రేష్ఠత కోసం కృషి చేయడానికి మరింత ప్రేరణ కలిగించిందని అన్నారు.

తీరం స్వచ్ఛతా అందరి బాధ్యత

విశాలాంధ్ర-కవిటి: తీరం స్వచ్ఛత అందరి బాధ్యత అని ఎంపీడీవో ఎల్.త్రినాథ్ అన్నారు. ఈ మేరకు శనివారం కొత్తపా లెం సాగరతీరంలో మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛ సాగర్, సురక్ష సాగర్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తీరంలో ఉన్నవ్యర్థాలను తొలగించారు. తీరం రక్షించు కోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరెడ్డి, ఏపీవో టి. మోహనరావు,పోలీసు సిబ్బంది, కస్తుర్భాపాఠశాల ఎస్ఓ పిలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యర్థుల పాల్గొన్నారు.

పచ్చదనం పరిశుభ్రత ముఖ్యం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : వాతారణ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవడానికి పచ్చదనం అవసరమని ప్రభుత్వాసుపత్రి ప్రధాన వైద్యులు పి. దేవేంద్ర అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆసుపత్రి ఆవరణంలో స్థానిక ఎమ్పిడిఓ కె.రామారావు, ఇతర వైద్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటారాట. ఆసుపత్రి వద్ద శక్తి వంచన లేకుండా వైద్యాన్ని అందిస్తున్నామని, అందుకు ఆసుపత్రి పరిసరాల్లో పచ్చదనం పెరిగి పారిశుద్ధ్యం మెరుగు పడితే ఆరోగ్యకరమైన జీవనాన్ని రోగులు కొనసాగిస్తారని అన్నారు. వైద్యులు బి.గౌతమి, శిల్ప, ఎన్ .నీలిమలతో పాటు ఇతర వైద్య సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపాలిటీ కమీషనర్ ఎన్. రమేష్ ఆధ్వర్యంలో గాంధీ పార్కు, రోటరీ క్లబ్ సౌజన్యంతో సంతపేట వంపు హౌస్ వద్ద మొక్కలు నాటారు. కమిషనర్ ఈ సందర్భంగా మాట్లాడుతు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటి, వాటి పరిరక్షణకు బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర, సచివాలయ శానిటేషన్, పర్యావరణ కార్యదర్శులు, ఆర్.పిలు, రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వయోజనులను విద్యావంతులను చేయాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : చాలా మంది నిరక్ష్యరాస్యతతో ఇప్పటికీ అవస్థలు పడుతున్నారని, పలు అంశాల పట్ల కనీస పరిజ్ఞాన, అక్షర జ్ఞానం లేక మోసపోతున్నారని అటువంటి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కమీషనర్ ఎన్. రమేష్ అన్నారు. ఈకార్యక్రమంలో మెప్మా టి.ఎం.సి బోర భాస్కరరావు, సి.ఓ సంతోష్ కుమార్, అర్పీలు పాల్గొనగా కంబాల చంద్రశేఖరం, కె. సాయిరాంలు వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు.

పేలవంగా సబ్జెక్టు క్లస్టర్ సమావేశాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రతీ మూడో శనివారం రెండో పూట నిర్వహిస్తున్న క్లస్టర్ సమావేశాల్లో విశేష బోధనా అనుభవం కలిగిన ఉపాధ్యాయులను ఉత్సవవిగ్రహాలుగా మార్చేసి కేవలం డిజిటల్ వీడియోలు చూడడానికే పరిమితం చేయడం వలన కాంప్లెక్స్ సమావేశాలు పేలవంగా జరుగుతున్నాయని ఎస్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ అన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యలో కరెంటు పోతే ఇక అంతే సంగతులు అని, సబ్జెక్టు ఉపాధ్యాయుల సమావేశం అయితే ఒకరిద్దరితో మరీ పేలవంగా జరుగుతున్నాయన్నారు. ఎలిమెంటరీ స్థాయిలో రెండేసి కాంప్లెక్స్ సమూహాలు ఒక దగ్గర సబ్జెక్టు కాంప్లెక్సు, మండలానికి ఒకే దగ్గర పూర్తి రోజు నిర్వహించి ఇటు విద్యార్థులకు అటు ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా ఉపాధ్యాయుడు బోధన అనుభవాన్ని పంచుకునేలా మరింత సమర్థ వంతంగా నిర్వహించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

బొరివంకలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం బొరివంక గ్రామంలో మండల వ్యవసాయ అధికారిని పిరియ శ్రీదేవి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో వరి వంటను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వరి వంటకు అగ్గి తెగులు, పాము పడ తెగులు గుర్తించడం జరిగిందని తెలిపారు. అగ్గి తెగులు నివారణకు ఎకరానికి 120 గ్రాములు ట్రైసాక్లోజోల్ మందును అలాగే పాము పొడ తెగులు నివారణకు ఎకరానికి 400 మిల్లీలీటర్లు హేకో కొనిజోల్ పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ కళ్యాణ్, రైతులు పాల్గొన్నారు.

దసరా సెలవుల్లోనే డీఎస్సీ అభ్యర్థులకు కౌన్సిలింగ్ జరపాలి

విశాలాంధ్ర-ఆమదాలవలస: 2025 డిఎస్సీలో ఎంపిక కాబడిన ఉపాధ్యాయ అభ్యర్థులకు ఈ దసరా సెలవుల్లోనే ఆయా జిల్లా కేంద్రాలలో కౌన్సిలింగ్ నిర్వహించి, వారు కోరుకున్న పాఠశాలల్లో దసరా సెలవుల అనంతరం రిఓపెనింగ్ రోజున జాయిన్ అయ్యేవిధంగా నియామక ఉత్తర్వులను రాష్ట్ర విద్యాశాఖ ఇవ్వాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూజారి హరి ప్రసన్న, పేడాడ కృష్ణారావు డిమాండ్ చేసారు దసరా సెలవుల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేసి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అం దిం చేందుకు చర్యలు తీసుకో వాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రజా భాగస్వామ్యం అవసరం

విశాలాంధ్ర-ఆమదాలవలసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం "గ్రీన్ ఆంధ్రప్రదేశ్" థీమ్తో పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించారని వక్తలు అన్నారు. శని వారం పట్టణ పరిధిలోని మునిసిపల్ కమిషనర్ తమ్మినేని రవి ఆధ్వర్యంలో, మండల ప్రాంతంలో 19 సచివాలయాల పరిధిలో అన్ని గ్రామపంచాయతీలలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను సమర్థ వంతంగా నిర్వహించారు. మునిసిపల్, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు కలిసి కలుపు మొక్కలను తొలగించి, మొక్కలు నాటారు. చెత్తను శుభ్రం చేసి, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు నిర్వహించారు. గ్రామాల్లో, వార్డులలో స్థానిక ఇంచార్జులు, ప్రజలు, స్వయం సహాయక బృందాలు, సచివాలయ సిబ్బందితో కలిసి భారీ

శుభ్రత డ్రైవ్లు, మొక్కలు నాటడం, ప్రతిజ్ఞ కార్యక్రమా లు చేపట్టారు. హెూమ్ కంపోస్టింగ్, టెర్రస్ గార్డెనింగ్ పై అవగాహన కల్పించారు. అన్ని పాఠశాలల్లో ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించారు. తద్వారా గ్రీన్ ఆముదాలవలస సాధ్యపడుతుందని, ఇది స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్రగా మారడానికి దోహదపడుతుందని తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజం శుభిక్షం

- ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజం శుభిక్షంగా ఉంటుందని ఆదిశగా ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక,సామాజిక, ధార్మిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తోటపాలెంలో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్నధాన కార్యక్రమాన్ని తన వంతు బాధ్యతగా సుమారు 2500 మంది అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి డాక్టర్ సూర శ్రీనివాసరావు సాయమందించారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏటా తోటపాలెం గ్రామస్తులు, స్థానిక యువత వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తోందని ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తన వంతు ఉడతభక్తిగా అన్నధాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంఈఓ సన్మానం

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని సత్యవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల విద్యాశాఖాధికారి, యు.శాంతారావు ఇటీవల జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన నక్క అప్పయ్య, మండలలోని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన రామారావు, ఎంటిఎస్, గణపతి మాస్టార్లకు క్లస్టర్ తరపున ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యా యురాలు, వకుళ రత్నమాల, ఏపిటిఎఫ్ అధ్యక్షులు, బి.కేశవరావు, పిఆర్టియు సభ్యులు, కె.వైకుంఠరావు, ఉపాధ్యాయులు, ఎన్.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికబద్ధంగా చదివితేనే లక్ష్యం చేరుకుంటారు

విశాలాంధ్ర-నరసన్నపేట: విద్యార్థులు ప్రణాళికబ ద్ధంగా చదివితేనే తాము పరీక్షల్లో లక్ష్యాన్ని చేరుకుం టారని పద్మావతి డిగ్రీ కళాశాలకు చెందిన చరిత్ర అధ్యాపకులు, ఎన్.చిన్నారావు అన్నారు. శనివారం స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాలలో చరిత్ర-సివిల్స్ సన్నద్ధత అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ పట్టుదలతో ముందుకు వెళితేనే ఏ రంగంలోనైనా విజేతలవుతారని, చరిత్రను కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని తెలిపారు. విజయపథం వైపు నడిపించే లక్షణాల్లో ఉత్తమమైనది ఆశయమని, అదే చోదక శక్తిగా మారి మార్గాన్ని నిర్దేశిస్తుందన్నారు. ప్రామాణిక పుస్తకాలు మొదలు ఇంటర్నెట్ ఆధారంగా తాజా పరిణామాలపై విశ్లేషణాత్మకంగా పట్టు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల చరిత్ర అధ్యాపకులు, వై.పద్మనాభరావు, కే.రాము, ఎన్.రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు డ్రగ్స్కు దూరంగా ఉండాలి : ఈగల్ సెల్ మెంబర్

విశాలాంధ్ర-నరసన్నపేట: విధ్యార్థులు డ్రగ్స్కు దూరంగా ఉండాలని ఈగల్ సెల్ మెంబర్, కె.రామచంద్రం అన్నారు. శనివారం స్థానిక మారుతీనగర్-2వ వీధిలో ఉన్న శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్లో ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో డ్రగ్స్పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఈగల్ సెల్ మెంబర్, రామచంద్రం మాట్లాడుతూ ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ ప్రకారం డ్రగ్స్తో దొరికిన వ్యక్తులకు సుమారు 20సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. మత్తు పధార్థాలకు అలవాటు పడిన విద్యార్థుల జీవితం నరకయాతనగా మారుతుందని, డ్రగ్స్ గూర్చి సమాచారం అందించాలంటే టోల్ ఫ్రీ నెంబర్- 1972కు ఫోన్ చేస్తే ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ ద్వారా రక్షించటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఏ.ఎస్.ఐ, ఎస్.చంద్రశేఖర్, శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు, బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యన్నారాయణ, పాగోటి లక్ష్మీ, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిపిఆర్ఎల్ కిట్స్ పంపిణీ చేసిన ఎంఈఓ, శాంతారావు

విశాలాంధ్ర-నరసన్నపేట: మం డలంలోని ఉర్లాం, బాడాం, సత్యవరంకు చెందిన క్లస్టర్ కాంప్లె క్సల ప్రధానోపాధ్యాయులకు మం డల విద్యాశాఖాధికారి-1, ఉప్పాడ శాంతారావు శనివారం ఎఫ్.ఎల్. ఎన్, టి.ఏ.ఆర్.ఎల్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడు తూ విద్యార్థులకు పాఠ్యాం శాలు బోధించి, వారి నైపుణ్యతను తెలుసుకునేందుకు పరీక్షలు నిర్వహించారలని తెలిపారు. అలాగే ఎం.ఈ.ఓ-2, పి.దాలినాయుడు మండలంలోని నరసన్న పేట, మడపాం, బొరిగివలస గ్రామాల్లో క్లస్టర్ కాంప్లెక్స్లను సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిం చి, సంతృప్తి వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పా ధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కిట్టాలపాడు లో స్వస్థనారి -ససస్థ పరివార్

విశాలాంధ్ర-హిరమండలం: మండలం లోని పెద్ద కిట్టలపాడు గ్రామం లో స్వస్థ నారి - ససస్థ పరివార్ కార్యక్రమం హిర మండలం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాదికారి డా,, పీ సాయికుమార్ మరియు డా,,రాధికా ఆధ్వర్యంలో గ్రామం లోని సచివాల యం ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం కు పెద్ద ఎత్తున గ్రామం లోని ప్రజలు మరియు చుట్టుపక్కల గిరిజన గ్రామాల ప్రజలు కూడా హాజరై వైద్య పరీక్షలు చేయించు కుని అవసరమగు సలహాలు మందులు అందజేశారు. కార్యక్రమం లో భాగంగా గర్భిణీ స్త్రీ లను తల్లులను కౌమరబాలికలను సమావేశపరచి వారికి అవ సరం మగు సూచనలు సలహాలు వైద్యులు అందించారు. నేటి స్త్రీలు ఆరోగ్యం గా ఉంటే ఆరోగ్యాకరమైన కుటుంబాలను అందిస్తార ని డా.. పీ సాయి కుమార్ డా. రాధిక మహిళలతో చెప్పారు. ఈ కార్యక్ర మంలో పి హెచ్ ఎన్ ఆదిలక్ష్మి, ఆరోగ్య సహాయకులు వి ఎం వి రాజు, బి లక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి అల్లక వినీత, 104సిబ్బంది -టీ శివరాంరాజు అప్పారావు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

సుందర మున్సిపాలిటీగా పలాస కాశీబుగ్గ

మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు

విశాలాంధ్ర-పలాస: సుందర మున్సిపాలిటీగా పలాస కాశీబుగ్గ జంట పట్టణాలను తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. శనివారం స్వచ్ఛభారత్-2025లో భాగంగా 'స్వచ్ఛత హి సేవ' (స్వచ్ఛోత్సవ్) కార్యక్రమంలో చెత్త వేసే ప్రదేశాలను (క్లీన్లీ నెస్ టార్గెట్ యూనిట్స్) శుభ్రం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభ్రం చేసిన ప్రాంతంలో చెత్త పునరా వృతం కాకుండా బ్యూటీఫికేషన్ చేయడంలో భాగంగా రంగురంగుల ముగ్గులు వేసి, ఆ ప్రాంతంలో ఎవరూ కూడా మళ్ళీ చెత్త వేయరాదనే భావనను ప్రజలకు కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని కమిషనర్ రామారావు తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర (సస) కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఏపీ కార్యక్రమం కింద మొక్కలు నాటే కార్యక్రమం పలాస, కాశీబుగ్గ జంట పట్టణాలలో, ఐ లవ్ పలాస జంక్షన్ వద్ద మరియు నెహ్రూ పార్క్ పలాస వద్ద మొక్కలు నాటే కార్యక్రమంను చేపట్టడం జరిగిందన్నారు. అలాగే కాశీబుగ్గ సంత మైదానం వద్ద శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు మరియు స్థానిక ప్రజలతో కలసి ప్రజలలో చైతన్యం కల్పించడానికి ర్యాలీని నిర్వహించి, జీడి పిక్క సెంటర్ పలాస వద్ద స్వచ్ఛ ప్రతిజ్ఞ చేస్తామన్నారు. పరిశుభ్రత అనేది నిరంతర ప్రక్రియ అని దీనిని ప్రతి వారు తమ ఇంటి నుంచే మొదలు పెట్టాలని కాలువలలో రోడ్లపైన బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేయరాదని,అలాగే సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధాన్ని అందరం కలిసి అమలు చేయాలని ప్రజలను కోరారు.

సిద్దూరు గ్రామంలో పల్లెనిద్ర

విశాలాంధ్ర-మందస: మండలం సిద్దూరు గ్రామంలో శుక్రవారం రాత్రి పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా మందస ఎస్.ఐ కె.కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కక్షలకు, గొడవలకు, దూరంగా ఉండాలనీ, మాదక ద్రవ్యాలను దగ్గరకు చేరనివ్వకూడదని హితవు పలికారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో ఇరుక్కో వద్దని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెప్పా రు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి క్రయ విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై, గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు

పవర్ ప్లాంట్ వ్యతిరేక పోరాట కమిటీ జెండా ఆవిష్కరణ

ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి

విశాలాంధ్ర,సరుబుజ్జిలి: శ్రీకాకుళం జిల్లా సరుబుజ్జిలి, బూర్జ మండలాల పరిధిలో 3200 మెగా వాట్స్ సామర్థ్యంతో తీసుకొస్తున్న థర్మల్ పవర్ ప్లాంట్ వలన తీవ్రమైన పర్యావరణ సమస్యలు ఉత్పన్నం అవు తాయని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ. యోగి అన్నారు. శనివారం అద్దురుపేట గ్రామంలో పవర్ ప్లాంట్ వ్యతిరేక పోరాట కమిటీ జెండాను ఆవిష్కరించారు. ఈ జెండా పట్టుకొని పవర్ ప్లాంట్ తరిమికొట్టే వరకు ఆదివాసీలు, రైతులు, మహిళలు పరిసర ప్రాంత రైతాంగం ఈ జెండా క్రింది సమీ కృతులై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ జెండాకు ఉన్న ప్రత్యేకతలను, నిబంధనలను వివరించారు. పచ్చని పంట పొలాల పత్రహరితంతో కూడిన పచ్చ రంగు జెండా, వ్యవసాయం చేస్తున్న చిహ్నం పచ్చదనానికి రైతాంగానికి వ్యవసాయానికి గుర్తుగా జెండాను ముద్రించారు. పవర్ ప్లాంట్ వ్యతిరేకించిన 24 ఆదివాసి గ్రామాలు, 20 మైదాన గ్రామాల రైతులందరూ ఈ జెండా పట్టుకొని పవర్ ప్లాంట్ ను తిప్పికొట్టేంతవరకు అభిరామంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. 22 సోమవారం జరిగే పవర్ ప్లాంట్ వ్యతిరేక బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ జండా ఆవిష్కరణలో పోరాట కమిటీ కార్యదర్శి సవర సింహాచలం, కోశాధికారి రవికాంత్, లక్ష్మణ్, అరిక ప్రసాద్, సవరకురమయ్య, సవర నాగేష్, సవర చుక్కయ్య, సవర కాంతయ్య పాల్గొన్నారు.

తప్పని సరిగా రక్త పరీక్షలు చేయించుకోవాలి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటలక్ష్మి

విశాలాంధ్ర-పలాస: విద్యార్థులు తప్పనిసరిగా భక్త పరీక్షలు చేయించుకోవాలని, రక్తహీనత ఉంటే పౌష్టికాహారం తీసుకోవాలని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి అన్నారు. శనివారం డిగ్రీ కళాశాల విద్యార్థినులకు క్యాన్సర్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో పలాస పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ దివాకర్, సి.హెచ్. ధనలక్ష్మి, హెచ్.ఎస్.బి. వాణిశ్రీ, ఏఎన్ఎంలు కే. సంగీత, రేవతి, పుష్ప, సిమ్మమ్మలు పాల్గొని 120 మంది విద్యార్థినులకు హిమోగ్లోబిన్, రక్తపోటు, డయాబెటిస్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థినులకు ఐరన్ టాబ్లెట్స్, కాల్షియం మరియు విటమిన్-బి కాంప్లెక్స్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జె. వెంకటలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థినులు తప్పనిసరిగా రక్తపరీక్షలు చేయించుకోవాలని, రక్తహీనత ఉంటే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఇటీవలి కాలంలో స్త్రీలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని. కాబట్టి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని అన్నారు. ఆధునిక సాంకేతికతలతో కీమోథెరపీ, రేడియో థెరపీ, ఇమ్యునో థెరపీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయని. క్యాన్సర్‌పై విజయానికి నివారణ, అవగాహన, పరిశోధన ముఖ్యమైనవని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎల్. గణపతి రావు, కామర్స్ అధ్యాపకులు ఎం. శ్రీనివాస్ పట్నాయక్, పి. వెంకటరమణ, గ్రంథాలయాధికారి బి. నర్సింహులు, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.గిరిజ, ఆంగ్ల అధ్యాపకులు ఆర్. దీప కుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని పరిరక్షణ చేయాలి

సామాజిక వేత్త లయన్.డా.ఎం.కె.మిశ్రో హెచ్.ఎం.బి.రమాదేవి

విశాలాంధ్ర : ఎల్ఎన్‌పేట : లక్ష్మీ నర్సు పేట గ్రామంలో గల మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పాఠశాల లో చదువుతున్న విద్యార్థి -విద్యార్థీనీలుకు మొక్కలు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటండి-ప్రకృతిని పరిరక్షణ చేయాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సర్వీస్ చైర్పర్సన్‌బీదివ్యాంగ ఉ ద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు సక్షం జిల్లా కన్వీనర్ సామాజిక వేత్త బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి పిపిఎవి మండల గౌరవ అధ్యక్షులు గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ప్రతినిధి లయన్. డా.ఎం.కె.మిశ్రో హెచ్.ఎం.బి.రమాదేవి ఉపాధ్యాయులు ఎస్.రామారావు,పి. లక్ష్మణరావు,టి.ఉపేంద్ర మరియు విద్యార్థి -విద్యార్థీనీలు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-టెక్కలి: మనం ఉంటున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ విద్యా శతపతి అన్నారు. మండలంలోని జండా పేట మినీ అంగన్వాడీ కేంద్రంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్రాలో భాగం గా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రదేశాలలో కాలువలలో మురు గునీరు నెలల ఉండకుండా చూడాలని, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ఉంచుకోవాలని ప్రజలకు వివరించారు. అనంతరం పరిశుభ్రతపై గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మినీ అంగన్వాడీ కార్యకర్త టీ దమయంతి, సహాయకురాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా అక్షరాంధ్ర

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో శనివారం అక్షరాంధ్ర ఉల్లాస్ శిక్షన కార్యక్రమం ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిక్షణ పొందినవారు ఎన్ఆర్ఈజీఎస్, ఎస్‌హెచ్‌జిలతో ఉన్న నిరక్ష్యరాస్యులకు చదవడం, రాయడంతో పాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, లీగల్ అక్షరాస్యత, చైల్డ్‌కేర్ ఎడ్యుకేషన్ అంశాలపై భోధిస్తారని ఆయన తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన వారికి బోధించేందుకు సంబంధిత పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం పి. సూర్యనారాయణ, ఎన్ఆర్‌జీఎస్ ఏపీవో జి. హరిప్రసాద్, టీసీ. రాంబాబు, రిసోర్సు పర్సన్స్ ఎన్. లక్ష్మణరావు, ఎం.బోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

నాట్య పోటీల్లో ప్రతిభ చూపిన వారికి 'భవిత' అభినందన

విశాలాంధ్ర-ఆమదాలవలస: టీటీడీ తిరుమల తిరు పతి దేవస్థానం సౌజన్యంతో ఈనెల 12వ తేదీ నుంచి 14 వరకు మూడు రోజులు పాటు తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి రాయలసీమ రంగస్థలం వేదిక ఆధ్వర్యంలో కూచిపూడి భరత నాట్యం పోటీలు జరిగే ఇందులో మన భవిత పాఠశాలకు చెందిన మూడవ తరగతి విద్యార్థిని తమ్మినేని భూమిక ఏడవ తరగతి విద్యార్థిని మెట్ట నేహ 9వ తరగతి విద్యార్థులు తమ్మినేని సాత్విక డబ్బేరు జస్మిత రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి వివిధ బహుమతులు పొందిన సందర్భంగా వీరికి మా భవిత పాఠశాల యజమాన్యం తరపున అభినందనలు

ఆక్వా ల్యాబ్ సందర్శించిన డిగ్రీ విద్యార్థులు

విశాలాంధ్ర-సోంపేట: సోంపేటలో గల డాక్టర్ వైఎస్సార్ ఆక్వా ల్యాబ్‌ను స్థానిక సంస్కారభారతి డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం సందర్శిం చారు. మత్స్యశాఖకు చెందిన ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ నందు నీరు, మట్టి విశ్లేషణ పరీక్షలు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి కె.రవికుమార్, ఎఫ్‌డిఓ ధర్మరాజు, చంద్రశేఖర్, కుమారస్వామి, జంతుశాస్త్ర అధ్యాపకు లు శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

సముద్రతీరం పరిశుభ్రం

విశాలాంధ్ర-సోంపేట: సముద్రతీర ప్రాంతం పరిశుభ్రత దినోత్సవం ఈ మండలం నదుమూరు తీరంలో శనివారం నిర్వహించారు. ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నదుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అటవీ శాఖ కాశీబుగ్గ రేంజర్ కె.మురళీకృష్ణంనాయుడు, బీట్ ఆఫీసర్ సంతోష్, లక్ష్మణ్, రవికుమార్, బారువ మెరైన్ పోలీస్ సీఐ రమేష్ సిబ్బంది కలిసి తీరాన్ని శుభ్రపరిచారు. ప్రధానోపాధ్యాయులు చక్రధర్, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారులు ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలను వివరించారు. ట్రీ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఎ.సోమేశ్వరరావు కార్యక్రమ నిర్వహణలో చురుకైన పాత్ర పోషించారు.

శిశు గృహానికి చిన్నారి..

విశాలాంధ్ర -పలాస: రైల్వే స్టేషన్‌లో తల్లి దండ్రులు లేకుండా తిరుగుతున్న చిన్నారిని అధికారులు గుర్తించి శిశు గృహానికి తరలించారు. శుక్రవారం ఉదయం ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ నుంచి పలాస స్టేషన్‌లో మూడేళ్ల బాలుడు ఒంటరిగా దిగాడు. ఈ విషయాన్ని ప్రయాణికులు 139 నంబరు ద్వారా సమాచారం అందించారు. అక్కడే ఉన్న ఆర్పీఎఫ్ సిబ్బంది బాలుడిని చైల్డ్ హెల్ప్‌లైన్ కి అప్పగించారు. తల్లిదండ్రుల గురించి విచారించిన ఎవరూ ముందుకు రాలేదు. ఆ బాలుడు ఏం చెప్పలేకపోవడంతో వివరాలు అందుబాటులోకి రాలేదు. అనంతరం బాలల సంక్షేమ సమితి ఆదేశాల మేరకు చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది ఆ చిన్నారిని శ్రీకాకుళంలోని అరసవల్లి శిశుగృహంలో చేర్పించారు. బాలుడికి సంబంధించి తల్లిదండ్రులు లేదా బంధువులు ఎవరైనా ఉంటే వెంటనే మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, శ్రీకాకుళంను సంప్రదించాలని అధికారులు కోరారు.

వసప కేజీబివిలో తహసీల్దార్ తనిఖీ



విశాలాంధ్ర కొత్తూరు.. స్థానిక తహసీల్దార్ బాలకృష్ణ మండలం వసప కేంద్రం లో నున్న కేజీబివి హాస్టల్ నందు శనివారం తనికి లు చేసి స్టాక్ రిజిస్టర్ లు పరిశీలించారు శనివారం రోజునకు 248 కేజీలు బియ్యం మిగిలి ఉండగా ఫిజికల్‌గా స్టోర్ రూమ్‌లో మొత్తం 1400 కేజీలు బియ్యం పట్టుబడినవి...రికార్డుల ప్రకారం అదనంగా 1150 కేజీలు ల బియ్యం ఉన్నట్లు తహసీల్దార్ బాలకృష్ణ గుర్తించారు.

భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిద్దామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. అంతర్జాతీయ తీర ప్రాంత శుభ్రపరచు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పెద్దగణగళ్లవానిపేటలో స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో కలసి ఆయన స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 193 కిలో మీటర్ల సువిశాలమైన తీరప్రాంతం ఉందన్నారు. బీచ్ శుభ్ర పరచు ప్రాంతంగా శ్రీకాకుళం మండలం పెద్దగణగళ్లవానిపేట బీచ్ ను శుభ్ర పరచుటకు ప్రభుత్వం ఎంపిక చేసినట్లు చెప్పారు. బీచ్ లో ఉన్న చెత్తను ఏరివేసి డస్ట్ బిన్‌లో వేశారు. బీచ్ లను సందర్శించే పర్యాటకులు బీచ్ లను శుభ్రంగా ఉంచాలన్నారు. బీచ్ లోకి ఎవరైనా వస్తే ఉపయోగించే చెత్తను డస్ట్ బిన్ లో లేదా మీతోనే తీసుకువెళ్లాలని చెప్పారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కింద జిల్లాలో ఇప్పటికే 912 గ్రామాల్లో 221 గ్రామాల వరకు ఓడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజ్ గాచేయడమైనదని, శనివారం కూడా 31 గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజ్ గా డిక్లేర్ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ గ్రామాల్లో పూర్తిగా పరిశుభ్రత పై అవగాహన, సోలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కింద ఇంకుడు గుంతలు, కంపోస్టింగ్ ఫెసిలిటీస్ ఉంటే ఆ గ్రామాన్ని మోడల్ గ్రామంగా ప్రకటించవచ్చన్నారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ యూ జ్ ప్లాస్టిక్‌గా డిక్లేర్ చేస్తామన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ వ్యర్థాలను సముద్రంలోకి నేరుగా విడిచి పెట్టడం వలన సముద్రపు నీరు కలు షితమై మత్స్య సంపదకు నష్టం వాటిల్లుతోందన్నారు. చేపలలోకి ప్లాస్టిక్ వెలు తోందని, ఆవుల కడుపులోకి ప్లాస్టిక్ వెలుతోందని, అసెంబ్లీలో కాలుష్యం పై పెద్ద చర్చ జరిగినట్లు చెప్పారు. కాలుష్య నియంత్రణకు ప్రజాప్రతినిధులు కూ డా సహకరించాలని కోరారు. కాలుష్య నియంత్రణకు ప్రజల నుండి పెద్ద ఎత్తున సహకారం వచ్చిన నాడే నియంత్రణ చేయగలమన్నారు. అక్టోబరు 2 నుండి ప్లాస్టిక్ రహిత శ్రీకాకుళంగా అమలు చేయనున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ నిషేధం పై కఠినంగా వ్యవహరిస్తామని, కేసులు బుక్ చేస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణ మన బాధ్యతన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిద్దామని పిలుపునిచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ పెద్దగణగళ్లవానిపేట బీచ్‌లో చాలా చెత్త ఉందని, చెత్తను తొలగించే బాధ్యత అందరమూ తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ ఒక్కరోజే కాకుండా ప్రతీ రోజు బీచ్ క్లీనింగ్ చేయాలన్నారు. మన ఇంటిని శుభ్రపరచునట్లే బీచ్‌ను శుభ్రం చేసుకోవాలన్నారు. ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్ మాట్లాడుతూ చెత్తను డస్ట్ బిన్ లోనే వేయాలన్నారు. ప్రతీ ఒక్కరూ దీనిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కరుణ శ్రీ, డిపిఓ కె. భారతి సౌజన్య, తహసిల్దార్ గణపతిరావు, ఎంపిడిఓ ప్రకాశరావు, డిస్ట్రిక్ట్ కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ పి. రాజశేఖర్, రిటైర్డ్ జాయింట్ ఛీఫ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ కె. రమేష్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎఈ సిహెచ్ హరీష్, పెద్దగణ గళ్లవాని పేట సర్పంచ్ బర్రి రామారావు, యువత, వివిధ కంపెనీల ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్రతోనే ప్రజలు ఆరోగ్యం

విశాలాంధ్ర-కవిటి: స్వచ్ఛాంధ్రతోనే ప్రజల ఆరోగ్యంగా ఉంటారని, జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని ప్రిన్సిపాల్ కె.సింహాచలం నాయుడు అన్నారు. ఈ మేరకు శనివారం కవిటి జూనియర్ కళాశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు శ్రమదానంతో కళాశాల ఆవరణంలో ఉన్న పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించారు. అనంతరం స్వచ్ఛాంధ్రపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో జె పాపారావు అధ్యాపకులు విష్ణుమూర్తి, పి.హరి, ఉగాది నాయుడు, డి అనసూయ, బి శ్రీను బాబు,కె. కరుణశ్రీ, డి.రమేష్, ఆనంద్, జనార్ధన రావు,అంజన,విద్యార్థులు పాల్గొన్నారు.

వయోజనుల అక్షరాస్యత కోసం 'ఉల్లాస్'ఎంపీడీవో

విశాలాంధ్ర-మందస: వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ పథకమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై.వెంకటరమణ అన్నారు. శనివారం మందస మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి ఉల్లాస్ పథక శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లాస్ పథకాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ అవగాహన, కుటుంబ సంక్షేమంతో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటం ఉల్లాస్ పథకం లక్ష్యాలన్నారు. వృత్తి నైపుణ్య అభివృద్ధి, ప్రాథమిక విద్య, సమానత్వాన్ని అందించటంతో పాటు సంపూర్ణ వయోజన విద్య కోర్సుల ద్వారా నిరంతర విద్యను ప్రోత్సహించడం ఉల్లాస్ పథకం లక్ష్యాలని వివరించారు. స్వచ్ఛంద సేవకులు తమ పరిధిలో చదువురాని వయోజనులను అక్షరా స్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.తిరు మల కుమార్, ఏపీఎం పైడికూర్మారావు, ఎన్.ఆర్.ఇజిఎస్ ఏపీవో బి.హరికృష్ణ, మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు.

విశ్వకర్మ త్రిరాత్రి మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర-హిరమండలం: శనివారం హిరమండలం మేజర్ పంచాయితీ బ్రాహ్మణ వీధిలోని శ్రీ కామాక్షి స్వర్ణకార సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ విశ్వకర్మ త్రిరాత్రి మహోత్సవంలో విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆహ్వానం మేర కు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం జి ఆర్ ప్రత్యేక పూజలు నిర్వహిం చుకొని, విశ్వకర్మ స్వామి వారి ఆశీస్సులు పొంది అనంతరం కమిటీ సభ్యులకి రూ.20 వేలు విరాళంగా అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్వకర్మ స్వామి అనుగ్రహంతో ప్రతి ఇంటా సుఖశాంతులు, కలగాలని మన సమాజం ఐకమత్యంతో ముందుకు సాగితేనే సుస్థిర అభివృద్ధి సాధ్యమ వుతుందని విశ్వకర్మ త్రిరాత్రి పూజలు సామాజిక సమైక్యతకు ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిర మండలపట్టణ టీడీపీ అధ్యక్షులు డా. పోతు రాజు శ్రీధర్, లింగు బేరి సిమ్ములు , చీపురు ఈశ్వర్ రావు మల్ల వరపు హరి, పీ వెంకట్ రమణ, బలగ వాసు విశ్వకర్మ సమాజ పెద్దలు పాల్గొన్నారు.

ప్రతి అంగనవాడి కేంద్రం పౌష్టికాహారం అందించాలి

విశాలాంధ్ర-జలుమూరు: ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు పోసన పదార్థాలు బాలింతలకు చక్కనైన పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ పర్యవేక్షణ అధికారి సీతారత్నం అన్నారు. జలుమూరు మండలం మర్రివలస గ్రామంలో శనివారం జరిగిన స్వస్తినారి స్వశక్తి అభయాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని పలు వివరించారు. కార్యక్రమంలో ఆమెతో పాటు స్థానిక ప్రజలు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

సర్పంచ్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం బెజ్జిపుట్టుగ పంచాయతీ పెద్ద కర్రివానిపాలెం గ్రామానికి చెందిన గుడాల జగన్నాధం ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ మేరకు శనివారం సర్పంచ్ ఎస్పి నారాయణ స్వామి ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కర్రి. గోపయ్య, కర్రి.దనుంజయం, పి.రామయ్య,జి. నాగ రాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మహిళా అక్షరాస్యతతోనే ఆర్థిక అభివృద్ధి

కమిషనర్ తమ్మినేని రవి

విశాలాంధ్ర-ఆమదాలవలస: మహిళ అక్షరాస్యతతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యపడుతుందని మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి అన్నారు. ఆమదాలవలస పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం మెప్మా ఆధ్వర్యంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్ర మంలో భాగముగా ఈ పురపాలక సంఘం పరిధిలో 752 సంఘాలు, 8640మంది సభ్యులలో నిరక్షరాశులయిన మహిళలను 1200 గుర్తించడం జరిగినది. వారిని రాయడం చదవడం పై శిక్షణ ఇచ్చుటకు గాను సదరు మహిళా సభ్యులకు 120 మంది ట్రైనర్ లను ఎంపిక చేస్తూ ఒక్కొక్క సభ్యురా లు 10 మందికి చదవడం రాయడం నేర్పించ డానికి గాను ఈరోజు 120కి మాస్టర్ ట్రైనర్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగినది. అలాగే చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ పై కూడా శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ తొపాటు మెప్మా టిఎంసి అయినా ఎస్ వి రత్నం మాస్టర్ ట్రైనర్ బి రమేష్, మెప్మా సిఓ నాగమణి మరియు వినోదు, ఆర్ పి లు పాల్గొన్నా రు. కార్యక్రమం లో మహిళలు పాల్గొని శిక్షన పొందారు.

వ్యవహారశైలి మారితేనే పరిశుభ్రత నిలుస్తుంది : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: పరిశుభ్రత కార్యక్రమాలు ఒకరోజు చేస్తే సరిపోవు, ప్రజల వ్యవహార శైలి, ప్రవర్తనలో మార్పు వచ్చినప్పుడే ఫలితం కనిపిస్తుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ - ప్రభుత్వం వైద్య కళాశాల విద్యార్థులతో కలిసి స్వర్ణాంధ్ర స్వ చ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. తరువాత విద్యార్థులతో మాట్లాడుతూ బయోమెడికల్ వ్యర్థాలు అత్యంత ప్రమాదకరమైనవి. వాటిని వేర్వేరు వర్గాలుగా వేరు చేయడం అలవాటు కావా లి. ఆసుపత్రిలో చదువుతున్న మీరంతా మరింత బాధ్యతతో ఉండాలన్నారు. దేశంలో రాష్ట్రంలో రోజుకు రెండుసార్లు చెత్త సేకరణ జరిగినప్పటికీ రోడ్ల పై చెత్త కనిపిస్తూనే ఉందని, కానీ తాను అధికారికంగా పారిస్‌లో పర్యటించినప్పుడు వారానికి రెండుసార్లు మాత్రమే చెత్త సేకరణ చేసినా పరిశుభ్రత కనిపిస్తోందని స్వయంగా చూశానని ఉదాహరణగా చూపారు. ఇది ప్రజల ప్రవర్తనలో మార్పు వల్లే సాధ్యమైంది. మనమూ అలాంటి అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ పిలుపుని చ్చారు. పరిశుభ్రత కార్యక్రమాలు ఒక్కరోజు చేసే కార్యక్రమం సరిపోదు, ప్రతిరోజు చెత్త మేము రోడ్డు మీద వేయకూడదు అని అనుకున్నప్పుడే ఇది సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిజిహెచ్ ఆవరణంలో మొక్కలు నాటారు. విద్యార్థులతో చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి ఆరు నెలలు దానిని సం రక్షించాలని సూచించారు. క్యాంపస్లో వీధి కుక్కల బెడద ఉందని, మహిళా విద్యార్థుల హాస్ట ల్‌లో లెగ్ ఆపరేటెడ్ డస్ట్‌బిన్స్ సరిపడా ఏర్పాటు చేయాలని, లోపల ఇంటర్నెట్ రావడం లేదని విద్యార్థులు తెలియజేశారు. దీనిపై సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మెడికల్ కాలేజ్ ఆవరణలో కలియ తిరుగుతూ డ్రైనేజీ, శానిటేషన్ తదితర అంశాలను పరిశీలిం చారు. విద్యార్థులు చూపించిన సమస్యలను స్వయంగా గమనించి పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం బాలికల వసతి గృహంలో వారితో కలసి భోజనం చేశారు .క్యాంపస్ పరిశుభ్రతను కాపాడుకోవడంలో విద్యార్థులు, సిబ్బంది ముందడుగు వేస్తేనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎస్పీ మహేశ్వ రరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ అప్పలనాయుడు, ఆర్ఎంఓ డాక్టర్ సుభాషిని, జాయింట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎన్జీవోరాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమంతు సాయిరాం, పాల్గొన్నారు.